06ATP27_06ATP27.qxd 01-08-2024 PM 10:31 Page 1



## శనీశ్వరున్ని దర్శించుకున్న మంత్రి సత్యకుమార్


మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎస్ఎస్‌కె సంఘం మాజీ అధ్యక్షులు కెవి.శ్రీనివాస్

**పావగడ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

పావగడ శనీశ్వరుని దర్శించుకున్న ఆంధ్ర ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం పావగడలోని శనీశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రిని ఎస్ఎస్‌కె సంఘం డైరెక్టర్ మాజీ అధ్యక్షులు కెవి.శ్రీనివాస్ దేవస్థానం పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజ అనంతరం మంత్రిని సన్మానించారు. ఈసందర్భంగా ఎస్ఎస్‌కెసంఘం డైరెక్టర్లు విశ్వ నాథ్, రఘు, బిజెపి, జెడిఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎంపి గోవింద కారజోళను కలిసిన బిజెపి, జేడిఎస్ పార్టీ నాయకులు


ఎంపి గోవింద కారజోళతో బిజెపి, జేడిఎస్ పార్టీ నాయకులు

**పావగడ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

చిత్రదుర్గం లోక్ సభ ఎంపి గోవింద కారజోళను సన్మానించిన జెడిఎస్ పార్టీ నాయకులు చిత్రదుర్గం లోక్ సభ భారతీయ జనతాపార్టీ ఎం.పి.గోవింద కారజోళ పావగడకు వచ్చిన సందర్భంగా పావగడ నియోజకవర్గ జెడిఎస్ పార్టీ యువనేత నల్లాని సురేంద్ర ఎంపిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పావగడ తాలూకాలోని సమస్యలను ఎంపితో చర్చించి తాలూకాకు తాగునీటితోపాటు సాగునీటిని అందివ్వాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెచ్చి తాలూకా అభివృద్ధికి ప్రాధాన్యత నివ్వాలని కోరామన్నారు. ఇందుకు ఎంపి గోవింద కారజోళ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి అశోక్, జెడిఎస్ నాయకులు మంజునాథ్ చౌదరి, తిరుమణి నాగేంద్ర, గంగాధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కార్యదర్శి రమా

**ధర్మవరం రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కార్యదర్శి రమా

గ్రంథాలయ కార్యదర్శి రమా గురువారం పట్టణ ప్రధాన గ్రంథాలయం కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల నుంచి హై స్కూల్ స్థాయి వరకు గ్రంథాలయమునకు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారను. పాఠకులకు కావాల్సిన అన్ని రకాల పుస్తకాలను గుర్తించి తెపి ్పంచాలని సూచించారు. గ్రంథాలయ శుభ్రత పట్లకూడా శ్రద్ధ వహించానలి తెలిపారు. దాతల ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించే విధంగా కృషి చేయానలిగ్రంథాలయ సభ్యత్వాన్ని పెంచేందుకు కూడా కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతితోపాటు సిబ్బంది సత్యనారాయణ, రమణ, శివమ్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు వర్గీకరణను సమర్ధించినందుకు హర్షం

**అగళి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్ధిస్తూ తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎమ్మార్పిఎస్ నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎమ్మార్పిఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. వర్గీకరణకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శ్రీనివాస్, కాంతరాజు, శివ, తిప్పన్న, శిగనాగప్ప,మంజునాథ్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపట్ల హర్షం

**గుంతకల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త**


మీడియాతో మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

ఎస్సి, ఎస్టి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపట్ల ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు నరసింహులు, నాయకులు మధు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఎస్సి, ఎస్టిలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ 30 ఏళ్ల అవిశ్రాంతంగా పోరాడి సాధించిన ఈ ఘనత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6.1 మెజార్టీతో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు చెప్పడం సంతోషదాయకమన్నారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు ఎస్సి, ఎస్టి వర్గాలకు విద్య, ఉద్యోగ విషయాల్లో ఎంతో దోహపడుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సహకరించిన నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తా

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

-ప్రజావేదికలో పాల్గొన్న అమరాపురం నాయకులు

**అమరాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త**


సిఎంఎన ప్రజావేదిక దృశ్యం

మడకశిర నియోజకవర్గం గుండుమల గ్రామంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఫించన్ల పంపిణీ, రైతుల పంట పొలాలను పరిశీలించి కరియమ్మ దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో అమరాపురం మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ అమరాపురం మండలంలో వక్క మార్కెట్‌తో పాటు రైతులకు సమన్వయం చేసి ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సిరికల్చర్, హార్టికల్చర్ కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, అమరాపురం మండల నాయకులు మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరాం, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, విశ్వేశ్వర, రఘు, నవీన్, ప్రసాద్, నాగరాజు, దాదు, బంగారుపాళ్యం తిప్పేస్వామి, కెంకెర తిమ్మరాయప్ప, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తాలూకా బిసి సెల్ ఉపాధ్యక్షుడు మంజుతారక్, రామకృష్ణ, చెన్నబసప్ప, బిజెపి సీనియర్ నాయకులు హనుమంతప్ప, ఎన్ఆర్ హనుమంతరాయప్ప, గుడిబండ మండల నాయకులు కెఎన్‌పల్లి సురేష్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, రాజు, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారు జాము 6 నుంచే పెన్షన్ల పంపిణీ

**అగళి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


పెన్షన్లు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి

ప్రభుత్వం పేద వృద్దులకు 4వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేసిన విషం తెలిసిందే. సచివాలయ ఉద్యోగులు ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్ పంపిణీకి శ్రీకారం చుట్టారు. జడ్పిటిసి ఉమేష్, కార్యదర్శి రంగనాథ్, మండల కేంద్రంలో పెన్షన్‌పంపిణీ నిర్వహించారు. తెల్లవారకనే 4వేలుపెన్షన్‌డబ్బు అందడంతో పెన్షన్‌దారులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## పెన్షన్ పెంచినందుకు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

- డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ

**అగళి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పేద వృద్దులకు, ఒంటరి మహిళ లకు, దివ్యాంగు లకు ఒకేసారి 1000 రూపాయ లపెన్షన్ పెంచినం దుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రమైన అగళిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. 1వతేదినుంచి పెన్షన్ పంపిణీతో పాటు డీలర్లద్వారా బియ్యం పంపిణీని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్, రాజన్న, శిగనాగప్ప, బసవరాజు, పవన్, రంగనాథ్, కరియన్న పాల్గొన్నారు.

## తల్లిపాలవారోత్సవాల పోస్టర్లు విడుదల

**గుంతకల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త**


పోస్టర్లను విడుదల చేస్తున్న మున్సిపల్ కమీషనర్, వైద్యులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుండి 7వతేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలకు సంబంధించి పోస్టర్లను గురువారం మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు వైద్యులు, సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలలో వున్న పోషక విలువలు, తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, హెల్త్ సూపర్‌వైజర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఆశాకార్యకర్తలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలాంటిది

**గుంతకల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త**


తల్లిపాలనప్రాముఖ్యతను వివరిస్తునన సూపర్‌వైజర్ పుష్పావతి

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలాంటిదని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవం అయిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు. అలాగే తల్లిపాల ప్రాముఖ్యతను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వేలాల్లో లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తగ్గిన ఆదాయం..!

-బహిరంగ వేలాల్లో పాటదారుల సిండికేట్

-గత ఏడాది కంటే రూ.25.25 లక్షలు తగ్గిన ఆదాయం


పెన్నహోబిళంలో వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆదాయానికి భారీ గండి పడింది. ఏ ఏడాదికా ఏడాది టెండర్ల ఆదాయంలో వృద్ధి కొనసాగాల్సి ఉండగా ఈసారి జరిగిన బహిరంగ వేలాల్లో వచ్చిన ఆదాయం గత ఏడాదితో పోల్చితే ఏకంగా 25.25 లక్షల రూపాయలు తగ్గింది. గత ఏడాది తలనీలాలు, టెంకాయల విక్రయం, కొబ్బరి చిప్పల సేకరణ వేలాలు 81,60,000 రూపాయలకు ఖరారుకాగా ఈ ఏడాది కేవలం 56,35,000 రూపాయలకే ఖరారు అయ్యాయి. టెంకాయల విక్రయం వేలం గత నెల 22న ఖరారుకాగా గురువారం ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల కార్యనిర్వహణ అధికారి బి.బాబు పర్యవేక్షణలో తలనీలాలు, కొబ్బరి చిప్పల సేకరణ, బియ్యం బేడల అమ్ముకొను హక్కు వేలాలు కొనసాగాయి. తలనీలాల సేకరణ వేలంలో 42 మంది డిపాజిట్లు కట్టి వేలంలో పాల్గొనగా పట్టణానికి చెందిన ఎం.సి.మారెన్న 27,00,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలం 52,05,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదితో పోల్చితే ఏకంగా 25.05 లక్షల ఆదాయానికి గండి పడింది. కొబ్బరి చిప్పల సేకరణ వేలంలో 17 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా షేక్షానుపల్లికు చెందిన ఎన్.చలపతి 5,70,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. ఈ వేలం గత ఏడాది 6,25,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదితో పోల్చితే 55,000 రూపాయల ఆదాయానికి గండి పడింది. బియ్యం బేడల మిశ్రమం అమ్ముకొను హక్కు వేలంలో 20 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా ఆమిద్యాలకు చెందిన బి.ఎర్రిస్వామి 33.50 రూపాయలకు కేజీ చొప్పున వేలం దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలం కేజీ 20 రూపాయలకు ఖరారై ఉండటం విశేషం. కాగా గత నెల 22న జరిగిన వేలంలో టెంకాయ విక్రయ వేలం ఖరారై ఉండగా గుంతకల్లుకు చెందిన రంగనాయకులు 23,65,000 రూపాయలకు వేలం దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ వేలం గత ఏడాది 23,30,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదితో పోల్చితే కేవలం 35,000 రూపాయలు మాత్రమేపెరిగింది. ఇదిలా ఉండగా గత ఏడాది తలనీలాల సేకరణ వేలంను 52,05,000 లక్షలకు దక్కించుకున్న పుల్లయ్య ఇప్పటికీ ఆలయానికి 15,52,300 రూపాయలు బకాయి ఉన్నట్లు సమాచారం. కాగా ఆదాయం తగ్గడంపై ఈఓ కె.విజయ్‌కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఇదివరకే రెండువేలాలు నిర్వహించగా సరైనపాట రాకపోవడంతో వేలాలు వాయిదా వేసి ఇప్పుడు 3వ సారి నిర్వహించామని ఇదివరకటి కంటే పరిస్థితి కొంచెం మెరుగుపడటంతోమళ్లీవాయిదావేయకుండా ఖరారుచేయడం జరిగిందన్నారు.

## పండుగలా పెన్షన్ల పంపిణీ

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం సామాజిక భద్రతా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 4571 మందికి 2.04 కోట్ల రూపాయల ఫించన్లను సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 6206 మందికి 2.35 కోట్ల రూపాయల ఫించన్లను పంపిణీ చేశారు. వార్డుల్లో, గ్రామాల్లో టిడిపి, జనసేన నాయకులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. దాదాపు 98 శాతం ఫించన్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ప్రసవం అయిన వెంటనే పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినబిడ్డకు కనీసం ఆరు నెలల పాటు ఖచ్చితంగా తల్లిపాలు ఇవ్వడం వల్ల వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు యల్లారాముడు, పవిత్ర, ఉదయభాను, సూపర్‌వైజర్ అమృతలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తిలక్ వర్ధంతి వేడుకలు

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో గురువారం బాలగంగాధర్‌తిలక్ 105 వర్ధంతి వడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వరాజ్యం నా జన్మహక్కు అంటూ ఆయన ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఆయన ఉద్యమాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కుళ్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, షెక్షావలి, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణపై తీర్పు చారిత్రాత్మకం

- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్‌ప్రసాద్

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త**


అంజన్‌ప్రసాద్

ఎస్‌సిల వర్గీకరణ పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్‌ప్రసాద్ అన్నారు. వర్గీకరణ చేసే అంశాన్ని రాష్ట్రాలకు కట్టబెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని, పలువురు అసువులు బాశారన్నారు. ఈ తీర్పువల్ల మాదిగల్లో అసమానతలు తొలగి 59 ఉపకులాలకు న్యాయం జరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఉరవకొండ మండలంలో 96.66 శాతం పింఛన్ల పంపిణీ

-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**


విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

మండలంలో గురువారం జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం 96.66శాతం పూర్తి అయిందని 10,256 మంది లబ్దిదారులకుగాను 9,913 మందికి పింఛన్లను పంపిణీ చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని 5 సచివాలయాల పరిధిలో 4,111 మంది లబ్దిదారులకుగాను 3,967 మందికి, పెద్ద కౌకుంట్ల పంచాయతీలో 2 సచివాలయాల పరిధిలో 975 మందికిగాను 924 మందికి, ఆమిద్యాల పంచాయతీలోని రెండు సచివాలయాల పరిధిలో 873 మందికిగాను 852 మందికి పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నింబగల్లు సచివాలయం పరిధిలో 534 మందికిగాను 509 మందికి, రాకెట్ల సచివాలయం పరిధిలో 610 మందికిగాను 590 మందికి, చిన్నముష్టూరు సచివాలయం పరిధిలో 641 మందికిగాను 622 మందికి, షేక్షానుపల్లి సచివాలయం పరిధిలో 589 మందికిగాను 572 మందికి, రాయంపల్లి సచివాలయం పరిధిలో 390 మందికిగాను 374 మందికి, మోపిడి సచివాలయం పరిధిలో 394 మందికిగాను 386 మందికి, లత్తవరం సచివాలయం పరిధిలో 333 మందికిగాను 327 మందికి, నెరమెట్ల సచివాలయం పరిధిలో 338 మందికిగాను 332 మందికి, వెలిగొండ సచివాలయం పరిధిలో 232 మందికిగాను 226 మందికి, బూదగవి సచివాలయం పరిధిలో 236 మందికిగాను 232 మందికి పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## పండుగలా కొనసాగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**


పింఛన్ల పంపిణీను పరిశీలిస్తున్న మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం ఉరవకొండ మండల వ్యాప్తంగా పండువలా కొనసాగింది. తెల్లవారు జాము నుండే ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు. ఉరవకొండ పట్టణంలోని 5 సచివాలయాల పరిధిలో కొనసాగిన పింఛన్ల పంపిణీను మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పర్యవేక్షించారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ రేగటి నాగరాజు పంచాయతీ కార్యదర్శి వి.మహేష్ కలిసి వెళ్లి లబ్దిదారులకు పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. నింబగల్లు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు కొంకా సిద్దప్ప, కలవకూరి వెంకటేష్, శివకుమార్, ఏరూరు పర్వతప్ప తదితరులు అధికారులతోపాటు వెళ్లి లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

## వైఎస్సార్‌సీపీకు రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు చంగల మహేష్

-పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు లేఖ పంపినట్లు వెల్లడి

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**


తన రాజీనామా లేఖను చూపుతున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చంగల మహేష్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటీసీ ఉరవకొండ పట్టణానికి చెందిన చంగల మహేష్ రాజీనామా చేశారు. గురువారం ఆయన ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు పంపారు. ఈ సందర్భంగా చంగల మహేష్ మాట్లాడుతూ పార్టీలో తాను వివిధ హోదాల్లో పనిచేశానని అయితే ప్రస్తుతం కుటుంబ, వ్యక్తిగత కారణాలతో వైఎస్సార్‌సీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. కాగా చేనేత సామాజికవర్గానికి చెందిన చంగల మహేష్ ప్రస్తుతం టౌన్ బ్యాంకు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు లైసెన్సును రద్దు చేసిన విషయం తెలిసిందే.

## నేడు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ అత్యవసర సమావేశం

-పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ అత్యవసర సమావేశం శుక్రవారం (నేడు) ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మీనుగలలిత అధ్యక్షతన జరిగేసమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు. కాగా గత నెల 30వ తేదీన జరిగిన పంచాయతీకు ఆదాయాన్నిచ్చే వనరుల నుండి వసూళ్ల హక్కు టెండర్లను ఖరారు చేయడానికి అత్యవసర సమావేశం కొనసాగనున్నట్లు సమాచారం.

## రేషన్ పంపిణీని ప్రారంభించిన నాయకులు

**అమరాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త**


నిత్యావసరసరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని నిత్యావసర సరుకులను రేషన్‌షాపుల వద్ద స్థానిక నాయకులు, కొత్తగా ఎంపికైన డీలర్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, మారుతిప్రసాద్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి లింగరాజు, బంగారు పాళ్యం తిప్పేస్వామి, దేవగానపల్లి స్టూడియో హనుమంతు, తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెలా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యావసరసరుకులు పంపిణీ చేయాలని డీలర్లను కోరారు.

05ATP01_05ATP01.qxd 01-08-2024 PM 10:55 Page 1



## మందకృష్ణ పోరాట ఫలితమే నేడు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు



సంబరాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు

**కదిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ఎస్సీల్లోని 59 కులాల సంక్షేమానికి చేసిన మంద కృష్ణ మాదిగ న్యాయమైన పోరాట ఫలితమే గురువారం సుప్రీం కోర్టు వెలువర్చిన ఎసీ ్స, ఎస్టీ వర్గీకరణ తీర్పు అని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ అన్నారు. కదిరి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సుప్రీం కోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైకు ర్యాలీ చేసి రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెల్లడిస్తూ ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా రాష్ట్రాలు చేసుకోవచ్చని న్యాయస్థానం వెల్లడించిందన్నారు. 30 ఏళ్ల అలుపెరుగని పోరాట ఫలితమే విజయం లభించిందని పోరాట ఉద్యమంలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగార్చడంకోసం ఎన్నో కుట్రలు జరిగాయని, సహనం కోల్పోకుండా పట్టుదలతో విజయం సాధించామన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ వెంట నిలబడ్డ జాతి ప్రజలందరికీ ఇది అంకితం చేస్తున్నట్లు వారు తె లిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు పలక ఆంజినేయులు, శ్రీనివాసులు, విశ్వనాథ్, నరసింహులు, కళ్యాణ్, నాగప్ప, చిన్నప్పయ్య, ఎంజెఎఫ్ యల్లమరాజు, బెనర్జీ, ఎంఎస్ఎఫ్ నాయకులు రాజు, పవన్, మురళీ, తేజ, కిరణ్‌లు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆప్రాన్‌ల అందజేత




ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి శస్త్ర చికిత్స ఆప్రాన్ అందజేస్తున్న డాక్టర్ మధన్ కుమార్

**కదిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ కదిరి పూర్వపు కార్యదర్శి డాక్టర్ సివి.మధన్‌కుమార్ ఆధ్వర్యంలో కదిరి ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ విభాగానికి సంబంధించి వంద శస్త్ర చికిత్స ఆర్పాన్, మాస్కులను గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎండి.హుస్సేన్‌కు అందజేశారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి అధ్యక్షులు సాయి నితిన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరువుకు నిలయమైన కదిరి ప్రాంతం చాలా వెనుకబడిందని ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ కేసులు ఎక్కువగా ఉన్నాయని, దీని వలన ఎక్కువ మంది కిడ్నీ జబ్బుల భారిన పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఖరీదైన చికిత్స నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లే వారని, ఇటీవల స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. డయాలసిస్ విభాగానికి తనవంతు సహాయంగా డా.సివి.మధన్‌కుమార్, రూ.35వేలు విలువ చేసే డయాలసిస్ సర్జికల్ సామాగ్రిని అందజేశారు. భవిష్యత్తులో ఏరియా ఆసుపత్రికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగార్జున, పచ్చి పులుసు రాఘవేంద్ర, శ్రీనివాస్, నాగేశ్వర్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## 1,428 మంది చేనేతలకు లబ్ధి




విద్యుత్తు అధికారులకు కృతజ్ఞతలు చెబుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించిన 100 యూనిట్ల ఉచిత విద్యుత్తు వినియోగంతో మండలంలోని 1,428 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరిందని చేనేత కార్మిక సంఘం నాయకులు మాయకుంట్ల మోహన్, బషీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి కృషి చేసిన విద్యుత్తు అధికారులు రాజారావు, విద్యుత్తు సిబ్బందికి వారు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకానికి తోడు ప్రస్తుత ప్రభుత్వం మాటిచ్చిన 200 యూనిట్ల ఉచిత విదు ్యత్తు అమలుకు కూడా విద్యుత్తు అధికారులు కృషిచేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ ఉచిత విద్యుత్తును పొందే చేనేతకార్మికుల సంఖ్య మరింత పెరగవచ్చని, అందుకు కార్మికులు అన్ని ఆధారాలు విద్యుత్తు అధికారులకు సమర్పించి లబ్ధి పొందవచ్చని వారు వివరించారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త**



ఫించన్ అందచేస్తున్న కౌన్సిలర్ విజయ్‌కుమార్

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను గురువారం పట్టణంలోని 33, 34వార్డులో కౌన్సిలర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పెన్షన్‌దారులకు ఇంటి వద్దకే వెళ్లే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన వార్డులోని లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్‌కుమార్, సచివాలయం సెక్రటరీ నారాయణస్వామి, తెలుగుదేశంపార్టీ నాయకులు పావురాల శీనయ్య, లింగం రవి, సూరి, రాజేష్, జయ, టిడిపి కార్యకర్తలు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు పంపిణీ కౌన్సిలర్ మల్లికార్జున

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వవార్డులో గురువారం ఎన్‌టిఆర్ భరోసా సామాజిక ఫించన్లను కౌన్సిలర్ మల్లికార్జున ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, సచివాలయం సిబ్బంది వార్డులోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు 4 వేల రూపాయల ఫించన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఫించన్ అందడంలో ఏమైనా సమస్యలు వున్నాయా అని ఆయన అడిగి తెలుసుకున్నారు.



ఫించన్ అందచేస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున, తదితరులు

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఈఓ రవీంద్రరాజు

**నల్లచెరువు, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా జరుగు బ్రహ్మోత్సవాలకు ఆయల ఈఓ రవీంద్రరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నివాసానికి వెళ్ళి కలిసి గురువారం ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణమాసంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రించే తగిన ఏర్పాట్లు చేయాలని, ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు విరవిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ రాజశేఖర్, సీనియర్ నాయకులు దాదం శివారెడ్డి, మాజీ ఎంపిపి సాహెబ్, అశ్వత్‌నాయుడు పాల్గొన్నారు.

## తండాలో తగ్గుముఖం పట్టిన విషజ్వరాలు

- పది రోజుల పాటు వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ కల్పనారెడ్డి



తండాలో వైద్య శిభిరాన్ని ఏర్పాటుచేసిన డాక్టర్ కల్పనారెడ్డి

**నల్లచెరువు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాజమౌలపల్లి తండా విషజ్వరాలతో అధికంగా ప్రబలించడంతో గ్రామ ప్రజలకు నానా ఇబ్బందులకు గురయ్యారు. మండల వైద్య అధికారులు కల్పనారెడ్డి వైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని వెంటనే స్పందించి గ్రామంలో పది రోజుల పాటు అక్కడే ఉండి శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించారు. ప్రతి ఇంటికి సందర్శించి వారితో ఆరోగ్య విధివిధానాలు కనుక్కుంటూ మందులు టీకాలు వేస్తూ చేపట్టారు. అదేవిధంగా గ్రామంలో వాటర్ ట్యాంక్‌లు, గుంతలు పరిశుభ్రంగా చేయించి బ్లీచింగ్,స్ప్రేయింగ్ చేయించి పారిశుధ్య చర్యలు చేపట్టారు. త్రాగునీటి వద్ద వాటర్ లీకేజి లేకుండా పరిశీలన చర్యలు చేపట్టారు. రాజమౌలపల్లి గ్రామవాసులు పది రోజుల పాటు మా గ్రామంలో వైద్య సేవలు ఎంతో కృషి చేసి వైద్యం చేపట్టారనీ గ్రామ ప్రజలు వైద్యసిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, ఏఎంఎల్‌హెచ్ గాయంత్రి, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, నారాయణమ్మ, మున్న, శ్రీనివాసరెడ్డి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు వెల్కువెత్తుతున్న ప్రశంసలు

**నల్లచెరువు, ఆగస్టు 1, ప్రభాతవార్త**



పెన్షన్‌ను పంపిణీ చేస్తున్న తహసిల్దార్ రవికుమార్, డిటి అనీల్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా నల్లచెరువు మండల తహసిల్దార్ రవికుమార్ సూర్యోదయం ముందు ఉదయం 5 గంటలకు అల్లుగుండు గ్రామంలోని అవ్వ, తాతలకు పెన్షన్ అందజేయడం పట్ల తహసిల్దార్ రవికుమార్‌కు ప్రశంసలు వెల్కువెత్తుతున్నాయి. లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేయడంలో గ్రామస్తులు, రాజకీయపార్టీ నాయకులు శభాష్.... తహసిల్దార్ అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అంతేకాకుండా మండల వ్యాప్తంగా ఉదయం 6 గంటలకే ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఒకరోజు ముందు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులతో తహసిల్దార్ రవికుమార్ సమన్వయం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్‌టిఆర్ భోరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమాన్ని ఒకటవ తేదిన 100 శాతం మండల వ్యాప్తంగా పంపిణీ అయ్యేటట్లు చొరవతీసుకున్నారు.

## పోస్ట్‌మెన్ రఘునాథ్‌రావు అనారోగ్యంతో మృతి

**తనకల్లు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



రఘునాథ్‌రావు ఫైల్‌ఫోటో

తనకల్లు తపాలా కార్యాలయంలో పరిధిలోని ముండ్లవారిపల్లి తపాలా కార్యాలయం నందు ఏబిపియంగా పోస్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బి. రఘునాథ్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించగా గురువారం మద్యాహ్నం బెంగుళూరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రఘునాథ్‌రావు చాలా మంది మనిషి అని, ఎవరికీ ఏ లోటు కలగకుండా విధులు నిర్వహించారనీ , రఘునాథ్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేస్తూ పోస్ట్‌ఆఫీస్ స్టాఫ్ నివాళులు అర్పించారు. నేడు శక్రవారం ముండ్లవాపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగునని వారి సమీప బందువులు తెలిపారు.

## ఇంటింటికి పింఛన్ పంపిణీలో బీజేపి నాయకులు జయరాం...

**నంబులపూలకుంట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీలో భాగంగా గురువారం మండల పరిధిలోని తిమ్మమ్మమర్రిమాను పంచాయతీ దిగువగూటిబైలు, ఎగువ గూటిబైలు, తిమ్మమ్మమర్రిమాను గ్రామాలలో బీజేపి శ్రీసత్యసాయిజిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 64,82,00 మందికి పింఛన్‌ను పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి 2019లో పెన్షన్‌ను రూ. 3వేలు చేస్తామని చెప్పి 5 సంవత్సరాలలో సక్రమంగా పెన్షన్ పంపిణీ చేసిన పాపాన పోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌డియే కూటిమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటి వద్దకే రూ. 4వేలు పెన్షన్ అందిస్తామని వాగ్దానం చేశారనీ, మాటకు కట్టబడి రూ. 4వేలు పెన్షన్‌ను అందించి నిరూపించారన్నారు.

## మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతికి నివాళులు

**ఓబుళదేవరచెరువు, జూలై 1, ప్రభాతవార్త**

మాజీ ఎంపీ, ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడుగా పనిచేసిన రమేష్ రాథోడ్ మృతి పట్ల గిరిజన సంఘం నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఓడిసి మండలం నల్లగుట్లపల్లికి చెందిన గిరిజన సంఘం నాయకుడు మరియు టిడిపి నాయకుడు శ్రీనివాస్ రాథోడ్ సోమవారం మండల కేంద్రంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆంజనేయులు, యల్లప్ప, రఘునాథ్‌రాథోడ్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేరిన వేళ

- న్యాయస్థాన నిర్ణయంపై సర్వత్రా హర్షం
- ప్రభుత్వాల చొరవకు ఎమ్మార్పీఎస్ నాయకుల కృతజ్ఞతలు



నాయకుల చిత్రపటాల ఎదుట కృతజ్ఞతాభావాన్ని ప్రకటిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 1, ప్రభాతవార్త**

మూడు దశాబ్దాల పోరాటం సర్వోన్నత న్యాయస్థాన నిర్ణయంతో ఫలించిందని, దశాబ్దాల కల దరిచేరిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీ పుల్లయ్య, రాజారత్నం, నరసింహులు, గండికోట లక్ష్మణ్, సూర్యుడు తదితరులు పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్‌లో భాగంగా ఏబీసీడీ వర్గీకరణకు మార్గం సుగమం కావడంతో యాడికిలోని చెన్నకేశస్వామి ఆలయం ముంగిట, గాంధీజీ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణ మాదిగ అలుపెరగని పోరాటంతోనే మాదిగ ఉపకులాల వర్గీకరణ సాధ్యమైందని, ఆయన 30 ఏళ్ల పాటు ఒకే రకం దుస్తులు ధరించి ఉద్యమం నడపడం గొప్ప విషయమని తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్‌ఛార్జి ఎంపీ పుల్లయ్య తెలిపారు. ఈ విజయం మందక్రిష్ణ మాదిగకే అంకితమని ఆయన అన్నారు. యావత్తు మాదిగ జాతి మందక్రిష్ణ మాదిగకు రుణపడి ఉండాలని, వర్గీకరణకు ప్రాణాలు అర్పించిన మాదిగ సోదరులకు ఈ విజయం అంకితమని ఎమ్మార్పీఎస్ తాడిపత్రి పట్టణాధ్యక్షుడు రాజారత్నం తెలిపారు. మాదగల వర్గీకరణ కలను సాకారం చేయడంలో మందక్రిష్ణ మాదిగకు అండగా నిలిచి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరుల త్యాగాన్ని మాదిగ జాతి ఎప్పటికీ మరవదని యాడికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహులు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు గండికోట లక్ష్మణ్‌లు అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. యాడికి మండలంలోని యాడికి, రాయలచెరువు, కమలపాడు, చింతలాయపల్లి, వేములపాడు, వెంగన్నపల్లి తదితర గ్రామాల నుంచి తరలివచ్చిన ఎస్సీ సామాజిక వర్గ యువకులు బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక ం చేశారు.

## ఉచిత విద్యుత్ అమలు చేయండి

- ఏపి చేనేత కార్మిక సంఘం



ట్రాన్స్‌కో ఎఇతో మాట్లాడుతున్న చేనేత సంఘం నాయకులు

**యాడికి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఏపి చేనేత కార్మిక సంఘం నాయకులు ట్రాన్స్‌కో ఏఇ రాజారావుతో అర్హులైన నేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు పరచాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జిఒ ప్రకారం 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా అయ్యేలా అమలు పరచాలని కోరారు. ప్రస్తుతం 1428 మంది చేనేత కార్మికులు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఇంకను అర్హులైన నేత కార్మికులకు కూడా ఉచిత విద్యుత్ అమలు పరచాలని కోరారు. స్పందించిన ట్రాన్స్‌కో ఎఇ రాజారావు అర్హులైన చేనేత కార్మికులు చేనేత గుర్తింపు కార్డు, విద్యుత్ బిల్లు, మగ్గంలో నేస్తున్న చేనేత కార్మికుని ఫోటో, ఆధార్‌కార్డు జెరాక్స్‌లను తమ కార్యాలయంలో అందచేస్తే ఆ దరఖాస్తులను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏఇని కలిసిన వారిలో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాయకుంట్ల మోహన్, జిల్లా అధ్యక్షులు బషీర్, అహ్మద్, చేనేత కార్మికులు శ్రీనివాసులు, శీనా వున్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం




**యాడికి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వున్న లీలావతి వృద్ధాశ్రమంలో తిరునాంపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి కుటుంబసభ్యులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. గ్రామానికి చెందిన శివరామిరెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శివారెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి వృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకురాలు తెలిపారు.

## ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

**యల్లనూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త**



ఫించన్ అందచేస్తున్న మండల కన్వీనర్

మండల కేంద్రంలో గురువారం ఉదయం నుండే ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు ఇంటింటికి వెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ పేదల ముఖంలో నవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశ్యంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా వుండేలా ఫించన్లు పంపిణీ చేసినట్లు ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకున్నారని ఆయన తెలిపారు.

## మరోసారి బియ్యం, కందిపప్పు ధరల తగ్గింపు

**యల్లనూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేస్తున్న బియ్యం, కందిపప్పు ధరలను మరోసారి తగ్గిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించినట్లు డిప్యూటి తహశీల్దార్ శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ మాట్లాడుతూ ప్రత్యేక కౌంటర్ ద్వారా గతంలో కందిపప్పు కిలో 160 రూపాయలకు, బియ్యం (స్టీమ్డ్‌రైస్) కిలో 49 రూపాయలకు, రా రైస్ కిలో 48 రూపాయలకు అందచేయడం జరిగేదని ప్రస్తుతం వీటి ధరలను ప్రభుత్వం మరోసారి తగ్గించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కందిపప్పు కిలో 150 రూపాయలు, బియ్యం (స్టీమ్డ్‌రైస్) కిలో 48 రూపాయలకు, రా రైస్ కిలో 47 రూపాయలకు తగ్గించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రాయితీపై అందచేస్తున్న కందిపప్పు, బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియచేశారు.

## విసి,రిజిస్ట్రార్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సాకే వీరాంజినేయులు



విసి సుదర్శన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సాకే వీరాంజినేయులు

**అనంతపురం రూరల్, ఆగస్టు01ప్రభాతవార్త:**

జెఎన్‌టియు విసిగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రావును, అదే విధంగా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కృష్ణయ్యలను వారి ఛాంబర్‌లో టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నాగభూషణం, గంగాధర్,మారుతి, ఎర్రిస్వామి, భాస్కర్‌లు మర్యాద పూర్వకంగా కలసి వారికి పుష్పగుచ్ఛాం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇచ్చినమాటను నెరవేర్చిన నేత సిఎం చంద్రబాబు నాయుడు

రాచానపల్లి టిడిపి,జనసేన నాయకులు



రాచానపల్లి పంచాయితీలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

**అనంతపురం రూరల్,ఆగస్టు01ప్రభాతవార్త**

మాటతప్పని మడమతిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబునాయుడు ఫించన్‌దారులకు ఇచ్చిన మాటను నెరవేర్చడం జరిగిందని అనంత రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ,అంజినేయులు,అల్లీఫిరా,బద్దెల మంజునాథ్, బిల్లా నాగరాజు,పూత్త ఎర్రిస్వామి,యాలేటీ గోపాల్,పసల ఆదినా రాయణ, ఈశ్వర్‌రెడ్డి,దుర్గం రవి,బుల్లేట్ రఫి,బండి ఈశ్వరయ్య వెంకట రాముడు, పూత్త రాజా,వెంకట్,కుమ్మర క్రిష్ట, టిడిపి,జనసేన నాయకులు తెలిపారు. గురువారం ఫెన్షన్‌దారులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఫించన్‌దారులకు పెంచిన పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమికి రాష్ట్రంలోని ప్రజలందరు ఓటు వేసి అత్యధిక మెజార్టీని ఇవ్వడం జరిగిందని అదే విధంగా రాప్తాడు నియోజక వర్గంలోని ప్రజలందరు పరిటాల సునీతకు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అవ్వతాతలకు 3వేల ఫించన్‌ను 4 వేలుకు పెంచడంతో ఆ పెన్షను ఫించన్‌దారులకు అందించి మాట తప్పని మడమతిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబునాయుడు నిలవడం జరిగిందన్నారు.

## పండుగలా పెన్షన్ల పంపిణీ......

- దేశంలో ఏ సిఎం ఫించన్ రూ.4వేలు ఇవ్వాలేదు.
- పాములాయి టిడిపి నాయకులు.



ఫించ్‌దారులకు ఫించన్ అందజేస్తున్న టిడిపి,జనసేన నాయకులు

**అనంతపురం రూరల్,ఆగస్టు01ప్రభాతవార్త:**

దేశంలోని ఏ ముఖ్యమంత్రి అవ్వాతాతలకు రూ.4 వేలు ఫించన్ ఇవ్వాలేదని కాని అవ్వాతాతలకు ఫించన్ రూ.4వేలు ఇస్తున్న ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడికే సాధ్యమని సోమలదొడ్డి ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్, సోమలదొడ్డి పంచాయితీ పాములాయి టిడిపి నాయకులు,జనసేన నాయకులు తెలిపారు.గురువారంఅనంతరూరల్‌మండలంలోని కందుకూరు, పూలకుంట,చియ్యేడు,మన్నీల,ఉప్పరపల్లి,కాటీగానికాల్వ,కక్కలపల్లి,ఆలమూర ు, కట్టకిందపల్లి,కక్కలపల్లి కాలనీ, కురుకుంట,కామారుపల్లి,చిన్నంపల్లి, అక్కంపల్లి,కొడిమి, ఎన్ఎన్‌కుంట,అనంత రూరల్,నారాయణపురం, రుద్రంపేట, గ్రామాల్లోని టిడిపి నాయకులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,దగ్గుబాటీ ప్రసాద్,జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఫెన్షన్‌దారులకు పెంచిన పెన్షన్లను సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులతోకలసికార్యదర్శులుముత్యాలరెడ్డి,అశోక్‌బాబు,మహేశ్వరరెడ్డి,ప్రేమ్ కుమార్,హిదయతుల్లా,మహమ్మద్‌రఫి,సర్దార్‌వలి,నరసింహరెడ్డి,మల్లికార్జునరె డ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమికి రాష్ట్రంలోని ప్రజలందరు ఓటు వేసి అత్యధిక మెజార్టీని ఇవ్వడం జరిగిందని అదే విధంగా రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలందరు పరిటాల సునీతకు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు. నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అవ్వతాతలకు 3వేలఫించన్‌ను 4 వేల ఫించన్‌ను అందించి మాటతప్పని మడమతిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబునాయుడు నిలవడం జరిగిందన్నారు.

## పండుగలా ఫించన్ల పంపిణీ కార్యక్రమం

తాటీచెర్ల పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి.

**అనంతపురం రూరల్, ఆగస్టు01ప్రభాతవార్త:**



ఫించన్‌దారులకు పెన్షన్ పంపణీ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండలం తాటీచెర్ల పంచాయితీలోని ఫించన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోను,స్థానిక నాయకులతో కలసి ఇంటీంటీకి వెళ్లి ఫించన్‌ను పండుగలాగా పంపిణీ చేయడం జరిగిందని టిడిపి నాయకులు, పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి తెలిపారు.తాటీచెర్ల, సోమల దోడ్డి, రాజీవ్ కాలనీ పంచాయితీలో ఉన్న వివిధ ఫించన్లతో పాటు వివిధ ఆనారోగ్యలతో మంచానికి పరిమితమైన వారికి ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

